

బొ(డాయి ప్రతిష్ఠ మహోత్సవానికి నాయకులకు ఆహ్వానం


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 03 మే , 2025 | పేజీలు : 06


# పోచంపల్లి బ్యాంకు సేవలు అభినందనీయం

వ్యవసాయ, సహకార, టెక్స్‌టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రభుత్వ రంగ బ్యాంకులకు మిన్నగా పోచంపల్లి అర్బన్ బ్యాంకును అభివృద్ధి చేసి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి రాష్ట్రవ్యాప్తంగా 22 శాఖలుగా విస్తరించడం చాలా అభినందనీయమని తెలంగాణ వ్యవసాయ, సహకార, టెక్స్ టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పోచంపల్లి బ్యాంకు యాజమాన్యాన్ని అభినందించారు. పట్టణంలోని పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కేంద్ర కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రారంభించిన అనంతరం ఆ బ్యాంకు చైర్మన్ తడక రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనతోపాటు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ కమిషన్




ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అండ్ డైరెక్టర్ మదన గోపాల స్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొన్ని రోజులుగా పట్టు వీడకుండా భువనగిరి ఎమ్మెల్యే బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ కలిసి ఒత్తిడి తెచ్చి బ్యాంకు ప్రారంభోత్సవానికి తప్పకుండా తమరే రావాలని పట్టుబట్టి ఆహ్వానించినందుకు చాలా సంతోషంగా ఉందని బ్యాంక్ ప్రారంభోత్సవానికి మీరు వస్తే గాని ప్రారంభించమని అడిగినప్పుడు తమ, ప్రభుత్వం పట్ల ఉన్న చిత్తశుద్ధిని చూసి ప్రారంభోత్సవానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు కూడా ఇంత అభివృద్ధి పథంలో నడవడం లేదని సిబ్బంది పనితీరు పట్ల ప్రశంసలు కురిపించారు. చిత్తశుద్ధితో ప్రజలకు ఖాతాదారులకు బ్యాంకు సేవల ద్వారా మంచి చేయాలనే తలంపు సంకల్పం ఉంటే విజయం సాధిస్తారని చెప్పడానికి పోచంపల్లి బ్యాంకు ఒక ఉదాహరణ అని సభాముఖంగా స్పష్టం చేశారు. లక్ష మంది ఖాతాదారులు బ్యాంకు పట్ల



చూపిస్తున్న విశ్వాసం అన్ని రకాలుగా ఆదుకోగలదనే నమ్మకం బ్యాంక్ అందిస్తున్నందుకు చేనేత కార్మికుల, ప్రభుత్వం తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రూ.404 కోట్ల టర్నోవర్‌తో నడుస్తున్న బ్యాంకు రూ.1000 కోట్లకు చేరుకుని ఖాతాదారుల లక్ష్యాలను నిర్దేశించుకుని అందరికీ మేలు జరిగేలా ఉత్తమ బ్యాంకుగా రికార్డులు నెలకొల్పాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం చేనేత ఇక్కత్ పరిశ్రమకు, సహకార సంఘానికి పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి ప్రోత్సాహం తరువాయి 2లో....

# ప్లాస్టిక్ నిషేధం మూన్నాళ్ళ ముచ్చటేనా?..



**ప్రజాపక్షం/నందికొండ:** అసలు ప్లాస్టిక్‌పై నిషేధం ఉన్నట్లా లేనట్లా ఒకవేళ నిషేధం ఉంటే కంట్రోల్ తప్పుతోందా.. లేక నిషేధం అమలు చేయడం సాధ్యం కావటం లేదా.. నందికొండ మున్సిపాలిటీలో ప్లాస్టిక్‌పై నిషేధం ఉన్నా కూడా వినియోగం మాత్రం ఆగడం లేదు. అధికారులు ప్లాస్టిక్ వాడకం నిషేధమని నాలుగు రోజుల హడావిడి ఆ తర్వాత ప్లాస్టిక్ వినియోగం మళ్లీ మామూలే. పురపాలక సంఘ అధికారులు ప్లాస్టిక్ వినియోగంపై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని , వారు మొక్కుబడిగా షాపుల మీద దాడులు నిర్వహిస్తారని, అలా దాడి చేసే ముందు కూడా వ్యాపారస్తులకు ముందుగానే సమాచారం అందుతుందని స్థానికులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. దీంతో వ్యాపారులు వారి జాగ్రత్తలో వారు ఉంటున్నారు. కొద్దిరోజుల క్రితం ప్లాస్టిక్ వినియోగదారులు, విక్రయదారులపై కేసులు నమోదుచేస్తామని హడావుడి చేసిన అధికారులు ఇప్పుడు ఆ విషయాన్ని మరచిపోయారు. దీంతో మళ్లీ ప్లాస్టిక్ వినియోగం భారీగా పెరిగిపోయింది. స్థానికంగా చెత్త దిబ్బగా మీద, డంపింగ్ యార్డుల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయి కనిపిస్తున్నాయి. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలు రోజురోజుకు పెరుగుతు ఉండటం అవసరం ఉన్నా, లేకున్నా ఏదో ఓ రూపంలో ప్లాస్టిక్ కవర్‌ను ఇంటికి తీసుకువెళ్తు ఉండటంతో ఒకసారి వాడి దాన్ని పడేస్తుండటంతో ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ వ్యర్థాల పరిమాణం రోజురోజుకు పెరుగుతున్నది. తేలికపాటి ప్లాస్టిక్ వ్యర్థాలు గాలికి కొట్టుకుపోతాయని భావిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు వాటిని తగలబెడుతూ ఉండటంతో ఇది కాలుష్యాన్ని మరింత పెంచుతోంది. 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచుల వినియోగం నిషేధం. వీటివల్ల పర్యావరణం దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వాలు కోర్టులు ఆదేశాలు జారీ చేసి హోల్ సేల్ డీలర్లు, వ్యాపారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలను ఆపాలని స్పష్టం చేసినా నాలుగు రోజుల తర్వాత మళ్ళీ షరా మామూలుగానే ప్లాస్టిక్ కవర్లు ప్రతి ఒక్కరి చేతుల్లో దర్శనమిస్తున్నాయి. నిషేధిత ప్లాస్టిక్ వినియోగానికి బదులుగా గుడ్డ లేదా నారతో చేసిన సంచులను వాడాలి కానీ అదేది మాకు పట్టదు అన్నట్లు ప్లాస్టిక్ వినియోగం మళ్లీ పెరిగిపోయింది. దాడులు చేసి ప్లాస్టిక్‌ని అరికట్టాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్లాస్టిక్ నిషేధానికి నడుం బిగిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

**చర్యలు తీసుకుంటాం: మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను**




వ్యాపారస్తులకు వారి వద్ద ఉన్న పాత స్టాకు అయిపోయే వరకు వారికి కొద్ది రోజులు అవకాశం ఇచ్చాం. ఇక సమయం అయిపోయింది ప్లాస్టిక్ కవర్లు వినియోగించే షాపులపై పూర్తి స్థాయిలో దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటాం.

# బొడ్డు సత్తయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

కమ్యూనిస్టు భావజాలం కలిగిన వ్యక్తి బొడ్డు సత్తయ్య

సత్తయ్య విగ్రహ ఆవిష్కరణ, వర్ధంతి సభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/చండూరు :** మారుమూల గ్రామంలో పుట్టి కమ్యూనిస్టు భావజాలం కలిగి అందరికి ఆదర్శంగా ఉన్న బొడ్డు సత్తయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలో బొడ్డు సత్తయ్య విగ్రహావిష్కరణ, వర్థంతికి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై సత్తయ్య కుటుంబ సభ్యులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పుట్టి హాస్టల్లో చదువుకొని కమ్యూనిస్టు భావజాలం ఉన్న వ్యక్తుల దగ్గర పని చేస్తూ అందరికి ఆదర్శంగా ఉండేవారని అన్నారు. ప్రతి తరువాయి 2లో..



# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

**ప్రజాపక్షం/మునుగోడు:** సిపిఐ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి అన్నారు. గురువారం మండలంలోని ఎలగలగూడెం గ్రామంలో గ్రామ శాఖ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మేడే సందర్భంగా ఆ గ్రామంలో కార్మికుల జెండాను అవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరివిముక్తి కోసం తెలంగాణలో జరిగిన నైజాం రాచరిక వ్యవస్థకు వ్యతి రేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని వారి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త పునరంకితం కావా లని అన్నారు. త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు అనేక అంశాలపై చర్చించారు. శాఖ కార్యదర్శి టి కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమా వేశంలో మండల కార్య వర్గ సభ్యులు ఈదుల కంటి కైలాస్,సహాయ కార్యదర్శి కె.వెంకన్న, బక్క నరసింహ, గోపగోని సైదులు, కట్టూరి లింగ స్వామి, టి రామచంద్రం, విజయ్, దాము వెంకన్న,టి నరసింహ, పరమేశ, కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా తీరుపారి కృష్ణయ్య, సహాయ కార్యదర్శిగా కట్టూరి వెంకన్న ప్రజాసంఘాల బాధ్యులను ఎన్నుకున్నారు.



# కులగణనపై బిజెపి ఓబిసి నేతల హర్షం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కేంద్ర మంత్రివర్గం దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టడాని హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి లు తెలిపారు. శుక్రవారం స్థానిక గడియారం సెంటర్లో బిజెపి ఓబీసీ మోర్చా అధ్య ర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా జనగ ణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, పిఎం నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నేతృ త్వంలో 1931 సంవత్సరం తర్వాత ప్రతిష్టాత్మకంగా జనగణతో పాటు కులగణ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం చారిత్రాత్మకమైదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు, వీరెల్లి చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిట్టల శ్రీని వాస్, ఏరుకొండ హరి, కన కయ్య, నాయకులు మిరి యాల యాదగిరి, ఆవుల మధు, ఆవుల కోటి, శేఖర్, చింత ముత్యాలరావు, పబ్బు నరేందర్, లగడపురం వెంకటేశ్వర్లు, నాగరాజు, పిన్నింటి నరేందర్ గడ్డం మహేష్, మేకల అనిల్, శాంతి స్వరూప్, కటకం శ్రీధర్, జగ్జీవన్, తార, పద్మ, శ్రీనివాస్ రెడ్డి, ఫకీర్ మోహన్ రెడ్డి, చంటి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెంకటాపురం గ్రామంలో ఘనంగా మేడే



**ప్రజాపక్షం/వలిగొండ:** వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, ఎలగందుల అంజయ్య, గ్రామ శాఖ కార్యదర్శి బొందయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానాయికుంటలో మేడే ఉత్సవాలు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** సుత్తె కొడవలి జెండాను సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ అవిష్కరించి మాట్లాడుతూ చికాగో నగరాన అమరుల రక్తంతో తడిచిన ఎర్ర జెండా స్ఫూర్తితో కార్మిక వర్గం ముందుకెళ్లాలని ఎనిమిది గంటల పని విధానం కోసం అనేక పోరాటాలు చేసిన కమ్యూనిస్టు యోధుల వార సత్వంతో ముందుకు సాగాలే అన్నారు. అనం తరం నూతనంగా నిర్మించిన భవన నిర్మాణ కార్మిక సంఘం (ఎఐటియుసి) జెండా దిమ్మెను ఆవిష్కరిం చారు. ఏఐటీయూసీ జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బోడ గంగులు ఆవిష్కరిం చారు. అనంతరం కళాకారుల ఆట పాటలతో ఉత్సా హంగా దాదాపు 50 మంది గ్రామస్తులతో ఉత్సవాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ శాఖ ఉప అధ్యక్షులు బోడ అంజయ్య, మాజీ అధ్యక్షులు చిప్పలపల్లి సుధాకర్, సిపిఐ, ఎఐటి యుసి నాయకులు ఎడ్ల వెంకటయ్య, ఉపేందర్, గణేష్, ప్రవీణ్, బోడా వెంకన్న, వాసు, పరుశురాములు, హరీష్, వంశీ, తీగల సైదులు, సాయిలు లచ్చయ్య వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ సిబ్బందికి వేసవి సెలవులు ఇవ్వడం హర్షణీయం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం వేసవి సెలవులు ఇవ్వడం హర్షణీయమని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురుజీ అన్నారు.శుక్ర వారం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుప త్రిలో సెక్టార్ ఏరియాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వడం పట్ల మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు ఆయన కృత జ్ఞతలు తెలిపారు. గతంలో తమ యూని యన్ ఆధ్వర్యంలో అధికారులకు ఎన్నో విన తిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయిన ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సెక్టార్ అధ్యక్షురాలు గుర్దెటి శారద, కార్యదర్శి దారా జ్యోతి, ప్రాజెక్టు నాయకురాళ్లు కలకోట జ్యోతి, కారింగుల సావిత్రి, నీరమ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ఎర్రజెండా

**ప్రజాపక్షం/చండూరు:** పేద ప్రజలకు ఎల్లప్పుడు ఎర్ర జెండా అండగా ఉంటుందని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్లరాజు సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చామలపల్లి సిపిఐ గ్రామ శాఖ మహా సభకు హాజరైయారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఉన్న పార్టీ అరుణ పతాకాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎర్రజెండా పార్టీ కష్ట జీవులకు ,బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. చామలపల్లి గ్రామంలో ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన రేషన్ కార్డులు , ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చామలపల్లి గ్రామంలో సిపిఐ బలోపే తానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయుటకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు దోటి వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి వెంకటేశం , పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బిజెపి మండల అధ్యక్షులుగా సింకారు సైదా

**ప్రజాపక్షం/డిండి:** బిజెపి డిండి మండల నూతన అధ్యక్షు నిగా డిండి గ్రామానికి చెందిన సింకారు సైదాను నియ మిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్‌రెడ్డి శుక్ర వారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యునిగా డిండి గ్రామానికి చెందిన వావిల్ల ఆంజియాదవ్‌ను నియ మించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య కార్యకర్తకు పార్టీ కోసం పనిచేసే వ్యక్తులకు బిజెపిలో పెద్ద పీటవేస్తారనేదనికి తమ ఎన్నిక నిదర్శనం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేర్చ డంలో పూర్తిగా భాగస్వామ్యం కానున్నట్లు తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహ ర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు డా. వర్షిత్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణ, వెంకటేష్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, రాములులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 9న బిఎన్ వర్ధంతి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఎంసిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బిఎన్ రెడ్డి 17వ వర్ధంతి నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్‌లు తెలిపారు. శుక్ర వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1922 మార్చి 15న తుంగతుర్తి మండలం కర్వీరాల కొత్తకూడెం గ్రామంలో బిఎన్ జన్మించారని గుర్తు చేశారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు ఎంపిగా ప్రజలచే ఎన్నికై ఉమ్మడి నల్ల గొండ జిల్లా అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఆయన వర్ధంతిని ఈనెల 9న 60ఫీట్ల రోడ్డులోని బిఎన్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు నక్క శ్రీనివాస్, ఎపూరి సోమన్న, ఉగ్రయ్య, ఓంకార్ పాల్గొన్నారు.

# అదనపు బాధ్యతలు స్వీకరించిన నాయబ్ తాహసీల్దార్

**ప్రజాపక్షం/మునుగోడు :** మునుగోడు తహసీల్దారుగా విధులు నిర్వ హించిన ఎం.నరేందర్ శుక్రవారం కొండమల్లేపల్లి మండలానికి బదిలీ అయ్యారు. డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న నేలపట్ల నరేష్‌ను తహసీల్దారుగా అదనపు బాధ్యతలను అప్పజెప్పగా ఆ మేరకు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు :బంటు వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** కేంద్రంలోని మోది ప్రభుత్వం కార్మి కుల హక్కులను కాలరాస్తూ శ్రమ దోపిడి చేస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మేడే ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. పేదల రక్తమాంసా లను పీల్చిపిప్పి చేసే కార్పోరేట్ సంస్థలకు దోచిపెడుతున్నాయని విమర్శించారు. దేశంలో నేటికీ 80శాతం మంది ప్రజలు పేదరికం తోనే మగ్గుతున్నారని, పేదల కష్టాలు తీర్చాల్సిన పాలకులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను కొత్త చట్టాలతో కాలరాసేం దుకు కుట్రలు జరుగుతుందని దీన్ని తిప్పి కొట్టేందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అంజనపల్లి రామలింగం, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వల్లపట్ల వెంకన్న, రైతు సంఘం జిల్లా సమితి సభ్యురాలు ఎరబోతు పద్మ, ఎస్.కె.షమీం, గువ్వల వెంక టయ్య, సైదమ్మ, ప్రమీల, శైలజ, మర్రి తిరుపతమ్మ, మల్లమ్మ తదిత రులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి నూతన తహసీల్దార్‌గా ఎం. నరేందర్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** కొండమల్లేపల్లి నూతన తహశీల్దార్‌గా ఎం.నరేందర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దా ర్‌గా విధులు నిర్వహించిన ఎండి.అన్వర్‌హుస్సేన్ అడవిదేవులపల్లి మండలానికి బదిలీ అయ్యారు. మునుగోడులో పనిచేస్తున్న నరేందర్ ఇక్కడికి తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా తహసీ ల్దార్ నరేందర్ మాట్లాడుతూ మండల పరిధిలోని భూ సమస్యలన్నిం టిని పారదర్శకంగా పరిష్కరిస్తానని అన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాల యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను కాంట్రాక్టర్ త్వరితగతిన పూర్తి చేయాలని తహసి ల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్ లు అన్నారు. శుక్రవారం ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలతో అన్ని రకాల సదుపాయాలతో ఇంటి నిర్మా ణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలు సందర్శించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట సామాజిక కార్యకర్త షేక్ రంజాన్ తదితరులున్నారు.

